ప్రజాశక్తి
శనివారం 28 సెప్టెంబర్ 2024 5 అనంతపురం

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

కార్మిక సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్

ప్రజాశక్తి - అనంతపురం కార్పొరేషన్

కార్మిక సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని పాతవూరు ఓవర్‌హెడ్ ట్యాంక్ ఆవరణంలో మున్సిపల్ కార్మికుల జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించారు. కార్మికసంఘం నాయకులు ఎరిస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.నాగభూషణ ప్రధాన ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒకటవ నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, మున్సిపల్ మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం. నాగరాజు, ఉపాధ్యక్షులు యస్.లక్ష్మీనారాయణ కోశాధికారి బత్తల ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శి తిరుమలేశు,ఉపాధ్యక్షులు శేషేంద్ర కుమార్,కోశాధికారి లక్ష్మీనరసమ్మ, పర్మినెంట్ యూనియన్ నాయకులు ఎల్.ముత్తురాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం నగరంలో మున్సిపల్ కార్మికులు అనేక సంవత్సరాలుగా పలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, డెత్ క్లెయిమ్స్, మృతిచెందిన కార్మికుల కుటుంబ సభ్యులలో కారుణ్య నియామకం కింద ఉద్యోగం, పనిముట్లు, రక్షణ పరికరాలు పెరిగిన నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంపు తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో యూనియన్ చేపట్టబోయే కార్యక్రమాలలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు సర్కిళ్లకు సంబంధించిన కమిటీ సభ్యులు శ్రీనివాసమూర్తి, మరియమ్మ, మంజుల, అక్కులప్ప, పెన్నోబిలేసు,బంగ్లా. రాఘవేంద్ర,నల్లప్ప, అరుణమ్మ, యం. ఆది, హిమాంబీ, నారాయణస్వామి, జయరాం, రవి, కుమార్,పెద్దన్న,హరి, శివ, ప్రభాకర్, శివేంద్ర ప్రజానాట్యమండలి కళాకారులు నాగేంద్ర, పుల్లన్న, మల్లేశు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి 88 వేల ఆర్థిక సాయం : మృతిచెందిన కార్మికుడు కొండన్న కుటుంబ సభ్యులకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తమ ఒక రోజు వేతనాన్ని అందజేశారు. శుక్రవారం నగరంలోని పాతవూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు ఒక రోజు వేతనం 88 వేల రూపాయలను సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.నాగేంద్ర కుమార్, ఒకటవ నగర ప్రధాన కార్యదర్శి వై.వెంకటనారాయణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. నాగభూషణ చేతుల మీదుగా అందజేశారు.

మృతుని కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

లీటర్ బేస్ వేతనాల చెల్లింపు విధానాన్ని ఉపసంహరించుకోవాలి

ఉపముఖ్యమంత్రికి సిఐటియు లేఖ

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామ్ రెడ్డి, శ్రీ సత్యసాయి తాగునీటి సరఫరా పథకంలో పనిచేస్తున్న కార్మికులు సరఫరా చేసే నీరు లీటర్ లెక్కన లెక్కించి వేతనాలు చెల్లించే విధానాన్ని ఉప సంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి ఓబులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు లీటర్ బేస్ వేతనాల చెల్లింపు విధానం అమలు చేస్తామన్న అధికారుల వైఖరి పై ఆయన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సిఐటియు ఆధ్వర్యంలో లేఖ పంపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో కార్మికులకు బకాయి వేతనాల చెల్లింపు జరుగుతున్నాయని దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అయితే జిల్లా అధికారులు తాగునీటి సరఫరా కార్మికులకు నూతనంగా ఇంజనీర్ల కమిటీ నివేదించిన లీటర్ బేస్ వేతనాలు చెల్లింపు విధానం అమలు చేస్తామంటూ చెబుతున్నారని, ఇది కార్మికులకు తీవ్రంగా నష్టం కలిగించే విధానం అని అన్నారు. సమగ్ర రక్షిత తాగునీరు అందించడం ప్రభుత్వాలకు బాధ్యత ఉందన్నారు. కార్మికులుగా తమ వంతు బాధ్యత నిర్వహిస్తూ ఉంటారని , విద్యుత్ అంతరాయం ఏర్పడిన, మోటార్లు మరమ్మతుకు గురైనా, పైపులు లీకైనా ప్రజలకు నీరు అందని పరిస్థితి ఉంటుందన్నారు. అలాంటప్పుడు లీటర్ బేస్ వేతనాలు చెల్లిస్తామంటే కార్మికులు నష్టపోతారన్నారు. మరమ్మతులకు గురైనప్పుడు దాని రిపేరీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు. అది సకాలంలో చేయకుండా కార్మికులకు వేతనాలకు కోత విధించేలా లీటర్ బేస్ విధానం అమలు చేస్తామండడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులను గమనించి లీటర్ వేస్ వేతనాల విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సురక్షిత నీరు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు బకాయి వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ గ్రాటిట్యూట్ బకాయిలు చెల్లించాలని కోరారు. తాగునీటి సరఫరా సంస్థలకు కాలం చెల్లిన పైప్లైన్లు మోటార్లు తొలగించి నూతనంగా ఏర్పాటు చేసేందుకు నిధులు విడుదల చేయాలని కోరారు .

పాతస్టాకు.. కొత్తధర..!

- దిగుమతి సుంకం పెంపుతో భారీగా పెరిగిన నూనె ధరలు
- అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- పట్టించుకోని వాణిజ్య శాఖ అధికారులు

వంటల్లో రుచి కావాలంటే నూనె ఉండాల్సిందే. అయితే ఇప్పుడా వంట నూనె ధరల మంట సలసలా కాగుతోంది. ఒక్కసారిగా లీటరుపై రూ. 15 పైగానే పెరగడంతో సామాన్యుడి వంటింట బడ్జెట్ గాడి తప్పింది. అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకొని నూనెల పై దిగుమతి సుంకాన్ని పెంచటంతో గతవారం నుంచి ధరల్లో పెరుగుదల పరుగులు తీసింది. దీనిపై వాణిజ్య పన్నుల శాఖ స్పందించి దుకాణాలను తనఖీలు చేసి, స్టాకు రిజిస్టర్‌ను పరిశీలన చేసి, ఎంత స్టాకు ఉంది. వ్యాపారులు అమ్ముతున్న వాటికి బిల్లులు ఇస్తున్నారా.? లేదా అని చూడాల్సుంది. అయితే ఆ అధికారులు నిద్ర మత్తులో నుంచి బయటకు రావడం లేదు.

ప్రజాశక్తి-హిందూపురం

వంటనూనె ధరలు సలసల కాగుతున్నాయి. ఆ వేడిలో సామాన్యుడు విలవిలాడుతున్నాడు. గత వారం నుంచి వంటనూనె లీటరు ధర రూ.15ల వరకు పెరిగింది. పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనె, సోయానూనె ధరలు పెరిగాయి. వంటనూనెలపై దిగుమతి సుంకం పెంచుతున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఆ మరుక్షణమే రిటైల్ వినియోగదారులు లీటరుకు రూ.15 పెంచేశారు. దిగుమతి సుంకానికి అదనంగా 5శాతం స్టాండెడ్ సెస్, 10శాతం అగ్రికల్చర్ సెస్ యాడ్ అవుతుంది. సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.115 నుంచి రూ. 130 వరకు పెరిగింది. చిల్లర దుకాణాల్లో ఇంకో ఐదు రూపాయలు ఎక్కువగానే అమ్ముతున్నారు. పామాయిల్ ధర రూ.95 నుంచి110 రూపాయలకు పెరిగింది. వేరుశనగ రూ.145 నుంచి రూ.154 పెరిగింది. దీపారాధన ఆయిల్ రూ.108 నుంచి రూ.121కి పెరిగింది. సన్‌ఫ్లవర్ 15 కేజీలడబ్బా రూ.1,750 నుంచి రూ.2వేలకు ఎగబాకింది. పామాయిల్ డబ్బా రూ.1,520 నుంచి 1,720 రూపాయలకు పెరిగింది. రైస్‌బ్రాన్ ఆయిల్ రూ.120 నుంచి రూ. 130కి పెరిగింది. ఒక్కసారిగా ధర పెరగడంతో వినియోగదారులు అల్లాడి పోతున్నారు. దిగుమతి సుంకం పెంచడంతో దళారులు రంగంలోకి దిగారు. ఉన్న ఆయిల్‌ను గోడౌన్లలో నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించి ఇంకా ధరలు పెంచేందుకు పన్నా గాలు పన్నుతున్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరలతో సామాన్యుల వంటింట బడ్జెట్ తలకిందులైంది. ఇప్పుడు వంటనూనెల పై దిగుమతి సుంకం పెంచడంతో సామాన్యులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. నూనె దుకాణాలను వెంటనే తనిఖీలు చేసి, పాత స్టాకు ఎంత ఉంది, పాత స్టాకు ఉన్నంత వరకు పాత ధరలకే విక్రయాలు జరిగే విధంగా చూడాల్సిన వాణిజ్య శాఖ అధికారులు కార్యాలయం నుంచి బయటకు రావాడం లేదు. దీంతో వ్యాపారులు ఆడిందే ఆట...పాడిందే పాటగా తయారైంది. వారు అధికధరలకు నూనె విక్రయిస్తు నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇప్పటికైనా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి, నూనె దుకాణాలపై దాడులు నిర్వహించి ధరలను కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.

జిల్లా ప్రజలపై రూ. 10 కోట్ల భారం : ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 50 లక్షల జనాభా, సుమారు 15 లక్షల కుటుంబాలు ఉన్నాయి. సగటున జిల్లాలో నెలకు 70 లక్షల లీటర్ల నూనె వాడకం ఉంటుందని అంచనా. ఒక్కసారిగా లీటర్‌పై కనిష్ఠంగా 15 రూపాయలు పెరిగినందున, నెలకు రూ. 10.5 కోట్లు అదనపు భారాన్ని జిల్లా ప్రజలు మోయాల్సి వస్తోంది. దసరా దీపావళి వంటి ముఖ్య పండుగలు వరుసగా ఉన్న నేపథ్యంలో నూనె వాడకం భారీగా పెరుగుతుందని, ఆ మేరకు మోయలేని భారం పడుతుందని సామాన్యులు వాపోతున్నారు.

పండుగల వేళ భయపెడుతున్న ధరలు : పండుగల సమయంలో వంటనూనె ధరలు పెరగడంతో వినియోగదారులు భయపడుతున్నారు. వినాయకచవితి పండుగ మొదలుకుని వచ్చే ఏడాది సంక్రాంతి వరకు చాలా పండుగలున్నాయి. వచ్చే నెలలో దసరా, ఆపై దీపావళి, క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో నూనె ధరలు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంటనూనె ధరలు పెరగడం వల్ల ఇతర ఆహార పదార్థాల ధరలు పెరిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని తగ్గించి ప్రజలపై భారాలు వేయకుండా చూడాలని, బ్లాక్ మార్కెటింగ్ ద్వారా గోడౌన్లలో దాచిన వంట నూనెలను బయటకు తీసుకొస్తే రేట్లు పెరుగుదలను నివారించవచ్చని వినియోగదారులు కోరుతున్నారు.

కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులు : వంటనూనెల ధరలు ఒకసారి పెరగడంతో ఉన్న నిలువలను దాచేసిన వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఏ దుకాణానికి వెళ్లినా వంటెనూనె లేదనే మాటే వినిపిస్తోంది. కొన్ని రోజులు ఈ కృత్రిమ కొరత సృష్టించి ఆ తర్వాత పెరిగిన ధరకు అమ్ముకోవచ్చన్నది కొందరి స్వార్థ వ్యాపారుల ఎత్తుగడ.

కల్తీకి అవకాశం : మార్కెట్లో వంట నూనె ధరలు పెరగడంతో అక్రమార్కులు జూలు విదిల్చే అవకాశాలు ఉన్నాయి. విడి విక్రయాల పేరుతో కల్తీ వ్యాపారానికి తెరలేపే ప్రమాదం ఉంది. రోడ్డు పక్కన ఉండే అల్పాహారశాలలు, చిన్న హోటళ్లు, మాంసాహార దుకాణాల వారు ఎక్కువగా విడిగా వంట నూనె కొనుగోలు చేస్తుంటారు. సమీప పట్టణ ప్రాంతాల నుంచి పల్లెలకు ఈ తరహా నూనె రవాణా అయ్యే అవకాశాలు ఉన్నాయి. పట్టణంతో పాటు పల్లెల్లో కిరాణా దుకాణాల్లోనూ ఈ విడి విక్రయాలు జరుగుతున్నాయి. ఈ అమ్మకాల్లో కల్తీలకు అవకాశం ఉంటుంది.

ఓ షాపులో అమ్మడానికి సిద్ధంగా ఉంచిన పాత స్టాకు

పాత స్టాకుకు పెరిగిన ధరల పట్టికను ప్రదర్శిస్తున్న దృశ్యం

ధరల పెరుగుదలతో సతమతం

ఇప్పటికే అన్ని రకాల ధరలు పెరిగాయి. నిత్యావసర సరుకులు కొనలేని పరిస్థితుల్లో ఉన్నాం. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగాయి. ఇప్పటికే బతుకు దెరువు కష్టంగా ఉంది. మరలా వంటనూనె ధర పెరగడం సామాన్యుడిపై పెనుభారమే. నూనె ధరలు పెరగటం వలన మిగిలిన ఆహార వస్తువుల ధరలన్నీ పెరుగుతాయి. ఈ పరిస్థితుల్లో సామాన్యులు బతికేది ఎలా.? వెంటనే వంటనూనె ధరలు తగ్గించాలి.

ఆజాద్,
వినియోగదారుడు, హిందూపురం

అధిక ధరలకు అమ్మితే కేసులు నమోదు

ఎంఆర్‌పి ధరల కన్నా అధిక ధరలకు ఎవరు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తాం. కేంద్రం వంట నూనెపై దిగుమతి సుంకం పెంచడంతో చాలామంది వ్యాపారులు వారి వద్ద ఉన్న పాత స్టాకును కొత్త స్టాకుగా చూపిస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీనిపై దాడులు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే పట్టణంలో 5 కేసులు నమోదు చేశాం.

శంకర్ ,
తూనికల కొలతల ఇన్స్‌పెక్టర్

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - అనంతపురం క్రైం

మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులను నియంత్రించాలంటే ప్రతి ఒక్కరూ మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఎస్, సిఐ స్థాయి అధికారులు సిబ్బందితో కలిసి మహిళా చట్టాలు, చిన్నారుల రక్షణ చట్టాలు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారికి ఫోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని వివరించారు. ఇంట్లో, పాఠశాలల్లో, వీధుల్లో, పొరుగువారితో ఎదురయ్యే వేధింపులు అసభ్య ప్రవర్తన గురించి నిర్భయంగా తల్లిదండ్రులకు తెలియచెప్పి వారి నుండి మొదట రక్షణ పొందాలని సూచించారు. ఎదుర్కొంటున్న సమస్యను ధైర్యంగా చెప్పినప్పుడే పూర్తి భద్రత అందించగలమని విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపారు. సామాజిక మాధ్యమాల వినియోగం పట్ల జాగ్రత్త వహిస్తూ వ్యక్తిగత వివరాలను వాటిలో నిక్షిప్త పరచకుండా, జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఏ సహాయం కావాలన్నా ఏ క్షణమైనా అనంతపురం జిల్లా పోలీసులు తోడుగా ఉన్నారని ఎలాంటి సమస్య అయినా హెల్ప్ లైన్ నెంబర్లు 100/112కు ఫోన్ చేసి తక్షణ రక్షణ పొందవచ్చని చెప్పారు.

నేడు నూతన మద్యం పాలసీపై చర్చావేదిక

ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి

అనంతపురం కలెక్టరేట్ : అక్టోబర్ ఒకటో తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానాన్ని అమలు చేయడం పట్ల సమాజంపై ప్రభావం పర్యావసనాలపై ఐద్వా ఆధ్వర్యంలో మేధావులు రాజకీయ ప్రజా మహిళ, విద్యార్థి సంఘాలు, సమాజ శ్రేయోభిలాషులతో శనివారం చర్చా వేదిక నిర్వహిస్తున్నట్లు ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి సావిత్రి తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు షాపులు ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోందని, ఇదే నిజమైతే దీన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు మద్యాన్ని ఆదాయం వనరుగా చేసుకుంటే ఆ ప్రభుత్వాన్ని వ్యతిరేకించాల్సిందే అన్నారు. విచ్చలవిడిగా మద్యం విక్రయించే విధానాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం స్థానిక ఎన్జీవో హోం లో నిర్వహించే చర్చా వేదికలో పాల్గొని సలహాలు సూచనలు అందించాలని ప్రజలు, మేధావులు ,విద్యార్థి మహిళా సంఘాలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సాధికారతతోనే మహిళల పురోగతి : డిఎంహెచ్‌ఒ

మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ ఇబి.దేవి

రాయదుర్గం : బాలికలు చదువుల్లో రాణించి జీవితంలో ఆర్థిక సాధికారత సాధించినప్పుడే మహిళా ప్రగతి, పురోగతి సాధ్యమవుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఇబి.దేవి తెలిపారు. 'బేటీ బచావో బేటి పడావో' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాలలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు.. పిసిపిఎన్ డిటి చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విస్తరణ అధికారులు త్యాగరాజు, గంగాధర్, రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఏఎల్ పద్మావతి, వైద్యులు రాజేంద్రప్రసాద్, అజర్, మాధవ, వైద్య ఆరోగ్య సిబ్బంది, కస్తూరిబా కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

పర్యాటక రంగానికి పెద్దపీట

ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ వినోద్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేద్దామని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం అనంతపురం నగర శివారులోని శిల్పారామంలోగల ఇంద్రప్రస్థ కళ్యాణ మండపంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అనంతపురం ఎంపీ, కలెక్టర్‌తో పాటు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలో పర్యాటక రంగంవైపు అన్ని దేశాలు చూస్తున్నాయన్నారు. పర్యాటక రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద, మన అందరి మీద కూడా ఉందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో హరిత హోటల్స్, టూరిజం రెస్టారెంట్స్ దీనస్థితికి చేరాయని ఈ ప్రభుత్వం పర్యాటక రంగానికి పెద్దపీట వేసి ముందుకు తీసుకువెళ్లే దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. అనంతపురం జిల్లాలోని ప్రకృతి సంపద, వాతావరణం పర్యాటక రంగానికి చాలా బాగుంటుందని అన్నారు. గత వైభవం, నాటి చరిత్ర తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని, వీటిని పర్యాటక రంగం ద్వారా భావితరాలకు తెలిసే విధంగా చూడాలని తద్వారా జ్ఞానాన్ని, ఆదాయ వనరులు సమకూరుతాయని తెలిపారు. ఇలాంటి వాటిపై స్కూలు, కాలేజీలలో నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో శిల్పారామాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా చూడాలన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో లేపాక్షి, పుట్టపర్తి, పెనుగొండ ఉండేవన్నారు. జిల్లా విభజన అనంతరం అనంతపురం జిల్లాలో పామిడి వద్ద ఉన్న అనంత గజ గరుడ లక్ష్మీనారాయణ దేవాలయంలో విశేష శిల్పకళ కలిగి ఉందని, అయితే ఈ జిల్లా వాళ్లకే ఈ విశిష్టత గురించి తెలియదని, ఇలాంటి దేవాలయాలను పర్యాటక రంగస్థలంగా తెలియజేయడానికి అవకాశం ఉందని అన్నారు. ఎంపీ చెప్పినట్లు పెన్నహోబిళం, నెట్టికంటి ఆంజనేయస్వామి ప్రాంతాలలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో రాకపోకలు నిర్వహించే ప్రాంతంలో బస్సు షెల్టర్లు ఏర్పాటు ఎంపీ నిధుల నుండి కేటాయించే విధంగా నివేదికలు తయారు చేసి పంపాలని చెప్పారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివద్ధి చేసి జిల్లాలోని ప్రజలు పర్యటించే విధంగా చూడాలని అన్నారు. ఈ అనంతపురం జిల్లా నందు దిలీప్ ట్రోఫీ నిర్వహించడం వల్ల ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు లభించిందని తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూనేషనల్ పార్కుకు పూర్వ వైభవం తెస్తామని చెప్పారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ టూరిజం సర్క్యూట్, ప్రపంచ పర్యాటక దినోత్సవం -2024 పోస్టర్లను ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన వ్యక్తిత్వ, క్విజ్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపర్చిన వారికి ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, డివిఇఒ వెంకటరమణ నాయక్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, అనంతపురం రూరల్ తహశీల్దార్ హరిబాబు, పర్యాటక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

30న చలో కలెక్టరేట్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్చుత్‌ప్రసాద్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 జూన్ ముందు నుంచి నేషనల్ హెల్త్ మిషన్ ఇతర వైద్య ఆరోగ్య పథకాల్లో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులు, మెడికల్ కాలేజ్ సిబ్బంది, వివిధ వైద్య విభాగాల్లో వయో పరిమితి పెంచి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, కోపరేట్ సొసైటీ, మెడికల్ రెప్స్, సమగ్ర శిక్ష, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, వెటర్నరీ, అగ్రికల్చర్, 108, 104, ఎలక్ట్రికల్, ఫారెస్ట్, సివిల్ సప్లయ్ హామాలీలకు కూలీ రెట్లు పెంచాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, అంగన్వాడీల వేతనాల పెంపుపై కమిటీ వేయాలనే తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న చలో కలెక్టరేట్ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హామాలీలు రామచంద్ర, ఈశ్వర్, గోవిం దప్ప, భవిత, అంగనవాడీ ప్రాజెక్టు కార్యదర్శి పాత క్క, నాయకులు లక్ష్మి, తులసి, పద్మ పాల్గొన్నారు.

జెఎన్‌టియుకు మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డు

అవార్డుతో జెఎన్‌టియు ప్రతినిధులు

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు ఉన్నత విద్యారంగంలో చేసిన విశేష కృషిని గుర్తించిన ముంబయికి చెందిన ఇండియా ఎడ్యుకేషన్ ఫోరం, ఇండియా ఎంప్లాయ్ ఫోరమ్ సంయుక్తంగా మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ అవార్డును ప్రదానం చేసినట్లు ఉపకులపతి హెచ్.సుదర్శనరావు తెలిపారు. ఈమేరకు శుక్రవారం స్థానిక విసి కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యునివర్సిటీ డేటాను దృష్టి లో ఉంచుకుని ముంబాయిలో వర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ఎస్‌వి.సత్యనారాయణకు అవార్డును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఒఎస్‌డి ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, డిఎపి ఎస్‌వి.సత్యనారాయణ, పిఆర్.భానుమూర్తి, జి.ప్రశాంతి, వైశాలి ఘోర్పడే, పి.సుజాత, ఎన్.విశాలి, ఎ.సురేష్‌బాబు, బి.ఈశ్వర్‌రెడ్డి, ఆర్.కిరణ్మయి, పద్మసువర్ణ, ఒటిపిఆర్ఐ డైరెక్టర్ బి.దుర్గాప్రసాద్, డిఎపి కోఆర్డినేటర్ ఎస్.అరుణ మస్తాని, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, తదితరులు పాల్గొన్నారు.

పెన్నోబిలం ఆలయ ఇఒగా రమేష్‌బాబు

ఉరవకొండ : మండల పరిధిలోని పెన్నహోబిలంలో వెలిసిన లక్ష్మీనరసింహ ఆలయ ఇఒగా ఎస్.రమేష్‌బాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విడపనకల్ మండల పరిధిలోని ఉండబండ వీరభద్ర స్వామి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న రమేష్‌బాబు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా భక్తులకు మౌలిక వసతులు ఏర్పాటుకు అందరి సహాయ, సహకారాలతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్‌స్వామి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

In The Court of The Hon'ble District Judge, Ananthapuramu
M.V.O.P.No:103/2024
Between:
Pulakunta Shiva Lakshmi and another ...Petitioners
V/S
Rama Murthy @ B.R.Rama Murthy and others ...Respondants
Notice to Respondants No:1&2
To,
R1:Rama Murthy @ B.R.Rama Murthy S/o Bandi Rangappa, Hindu, R/at Burudugunte (V) and (P), Chintamani Taluk, Chikbalapur (D) Karnataka State.
R2:P.Pratap Reddy S/o P.Nagalinga Reddy, Hindu, R/at No:33, 1st Main, New Kalasipalyam Extention, Bangalore City-560002
పై దావాలోని 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 17/10/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున పై తెలిపిన కోర్టులో 17/10/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా మీ తరుపు లాయరు గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున కేసు తీర్మానించెదరని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.NAGARJUNA REDDY,
Advocate, Ananthapuram.
Cell:9440874191

In The Court of The Hon'ble District Judge, Ananthapuramu
M.V.O.P.No:1/2024
Between:
K.Veeranarappa @ K.Veera Nagappa ...Petitioner
V/S
Gangadhar and others ...Respondants
Notice to Respondants No:1&2
To,
R1:Gangadhar S/o Ram Saanehi, Hindu, R/at Chauki Mustafabad (V) Makranandnagar (P), Kannaw (D)-209726.
R2:Sadul Danabhai Bharwad S/o Danabhai Bharwad, Hindu, R/at D.No:16, Pramukh Villa Samarwani, Silvassa, Dadra and Nagar Haveli, UT of DNH and DD-396230.
పై దావాలోని 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 07/10/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున పై తెలిపిన కోర్టులో 07/10/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా మీ తరుపు లాయరు గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున కేసు తీర్మానించెదరని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.NAGARJUNA REDDY,
Advocate, Ananthapuram.
Cell:9440874191

In The Court of The Hon'ble District Judge, Ananthapuramu
M.V.O.P.No:102/2024
Between:
Neeluru Nagalakshmi @ Niluru Nagalakshmi and another ...Petitioners
V/S
Rama Murthy @ B.R.Rama Murthy and others ...Respondants
Notice to Respondants No:1&2
To,
R1:Rama Murthy @ B.R.Rama Murthy S/o Bandi Rangappa, Hindu, R/at Burudugunte (V) and (P), Chintamani Taluk, Chikbalapur (D) Karnataka State.
R2:P.Pratap Reddy S/o P.Nagalinga Reddy, Hindu, R/at No:33, 1st Main, New Kalasipalyam Extention, Bangalore City-560002
పై దావాలోని 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 17/10/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున పై తెలిపిన కోర్టులో 17/10/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా మీ తరుపు లాయరు గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున కేసు తీర్మానించెదరని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.NAGARJUNA REDDY,
Advocate, Ananthapuram.
Cell:9440874191

In The Court of The Hon'ble District Judge, Ananthapuramu
M.V.O.P.No:101/2024
Between:
D.Huseainbi @ Dudekula Hussain bee and another ...Petitioners
V/S
Rama Murthy @ B.R.Rama Murthy and others ...Respondants
Notice to Respondants No:1&2
To,
R1:Rama Murthy @ B.R.Rama Murthy S/o Bandi Rangappa, Hindu, R/at Burudugunte (V) and (P), Chintamani Taluk, Chikbalapur (D) Karnataka State.
R2:P.Pratap Reddy S/o P.Nagalinga Reddy, Hindu, R/at No:33, 1st Main, New Kalasipalyam Extention, Bangalore City-560002
పై దావాలోని 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 17/10/2024 వ తేదికి వాయిదా వేసినారు. కావున పై తెలిపిన కోర్టులో 17/10/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వయంగా గానీ లేదా మీ తరుపు లాయరు గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున కేసు తీర్మానించెదరని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.NAGARJUNA REDDY,
Advocate, Ananthapuram.
Cell:9440874191

అనుమతులు లేని ప్రయివేట్ క్లినిక్‌ల సీజ్

ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులతో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ దేవి

ప్రజాశక్తి-రాయదుర్గం

వైద్య ఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా రాయదుర్గంలో వైద్య చికిత్సలు అందిస్తున్న మూడు ప్రయివేట్ క్లినిక్‌లను రాయదుర్గంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.భ్రమరాంబికాదేవి సీజ్ చేశారు. డిఎంహెచ్‌ఒ రాయదుర్గం పర్యటనలో భాగంగా మండలంలోని ఆవులదట్ల వద్ద ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి వైద్యసేవలను పరిశీలించారు. అక్కడి నుంచి రాయదుర్గంలోని బళ్లారి రోడ్డులో ఉన్న మూడు ప్రయివేట్ క్లినిక్‌లను తనిఖీ చేయగా వైద్య ఆరోగ్యశాఖ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా, తగిన విద్యార్హత లేకపోవడంతో సీజ్ చేశారు. కాగా వైద్య అధికారి తనిఖీ చేస్తున్న విషయం తెలిసిన వెంటనే మరి కొన్ని క్లినిక్‌ల నిర్వాహకులు మూసివేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ ప్రభుత్వం కేవలం ప్రథమ చికిత్స అందించేందుకు మాత్రమే ఆర్‌ఎంపీ డాక్టర్లకు అనుమతులు ఇచ్చిందన్నారు. ఆర్‌ఎంపీలు వివిధ వైద్య పరీక్షలు చేయడం, ఇంజక్షన్లు, సెలైన్ ఎక్కించడం వంటివి నిబంధనలకు విరుద్ధమన్నారు. తన ముందే కొందరు ఆర్‌ఎంపీ వైద్యులు పిల్లలు, వృద్ధులు, దంత చికిత్సలు అందించడం చూసి విస్మయం వ్యక్తం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకూ నిబంధనలు పాటించిన నాలుగు ప్రయివేటు క్లినిక్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి గంగాధర్, త్యాగరాజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాజేంద్రప్రసాద్, సందేశ్, అజాంఖాన్, ఆరోగ్య పర్యవేక్షకులు రామాంజనేయులు, ఆరోగ్య విద్య బోధకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు ఉపకేంద్ర తనిఖీ

మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని డిఎంహెచ్‌ఒ ఇ.బి.భ్రమరాంబికాదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మహిళకు అంత్యక్రియలు

మృతదేహం ముందు ప్రార్థనలు చేస్తున్న ఆవాజ్ నాయకులు

అనంతపురం కలెక్టరేట్ : ఆవాజ్ ఆధ్వర్యంలో ముచ్చవల్లి షకీల్ షఫీ సహకారంతో ముస్లిం మహిళకు శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. అనంతపురం పెద్దాసుపత్రిలో సోమందపల్లికి చెందిన నూర్జాహాన్ (50) అనారోగ్యంతో ఈనెల 26న రాత్రి 12 గంటలకు మృతిచెందింది. ఈమె భర్తకు 60 సంవత్సరాలు ఉంటాయి. అతనికి తోడు బంధువులు ఎవరూ లేకపోవడంతో సోమిందపల్లికి చెందిన కుటుంబ సభ్యులు సత్యసాయి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్‌కు తెలియజేశారు. ఆయన అనంతపురం సిపిఎం కార్యదర్శి వి.రాంభూపాల్ సమాచారం అందించారు. రాంభూపాల్ వెంటనే ఆవాజ్ నగర కమిటీ నాయకులు తెలియజేయడంతో వారు ఆసుపత్రికి వెళ్లి ముస్లిం మహిళ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ నగర కార్యదర్శి వలి, సిపిఎం నగర కార్యదర్శి రామ్‌రెడ్డి, ప్రకాష్, 2వ పట్టణ ఆవాజ్ కార్యదర్శి ఇర్ఫాన్, గౌస్, వన్నూర్‌వలి, బాబావలి, అక్బర్, ఇస్మాయిల్, నల్లప్ప, పీరా, హాజీ, షరీఫ్, అలీ, రియాజ్, ముబారక్, నూర్, యాస్మిన్, తదితరులు పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాలకు 'శ్రీవారిని' వాడుకుంటున్న చంద్రబాబు

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం



విలేకరులతో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

సిఎం చంద్రబాబు తన స్వార్థ రాజకీయాలకు తిరుమల శ్రీవారిని వాడుకుంటున్నారని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటామిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సిఎం జగన్ పర్యటనను అడ్డుకునేందుకు డిక్లరేషన్ పేరుతో కొత్త డ్రామా చేస్తున్నారని విమర్శించారు. జగన్ తిరుమలకు వెళ్లడం ఇదేమైనా తొలిసారా..? అని నిలదీశారు. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారని గుర్తు చేశారు. అంతేగాకుండా సిఎం హోదాలోనూ శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారన్నారు. సాక్షాత్తూ దేశ ప్రధాని మోదీ తిరుమల పర్యటనకు వస్తే జగన్ వెంట ఉండి మరీ శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నార్నారు. ఆ రోజు డిక్లరేషన్ గురించి మాట్లాడని బిజెపి నాయకులు.. ఇప్పుడు మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. ఇకపోతే తిరుమలలో కల్తీ అయిందని చంద్రబాబు చెబుతున్న నెయ్యిని అసలు వాడనప్పుడు లడ్డూ ఏ విధంగా కల్తీ అవుతుందన్నారు. నాలుగు ట్యాంకర్ల నెయ్యిలో వెజిటబుల్ ఆయిల్ మూలాలున్నాయని గుర్తించిన వెంటనే.. ఆ ట్యాంకర్లను వెనక్కు పంపించామని, ఆ నెయ్యిని వాడలేదని టిటిడి ఇఒ శ్యామలరావు మీడియా సమక్షంలో స్పష్టంగా ప్రకటించారని గుర్తు చేశారు. కేవలం చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసమే రాజకీయ రంగు పులిమారని ధ్వజమెత్తారు. తిరుమలను, తిరుమల లడ్డూతోపాటు వెంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు శనివారం జిల్లావ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో పూజాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి-అనంతపురం

సీమంతంలో పాల్గొన్న ఎంపీ అంబికా, నాయకులు

ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ రెవెన్యూ భవనంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సాయిట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే వారి ఇల్లు, కుటుంబం ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన ఆంధ్రప్రదేశ్, భారతదేశం కోసం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ గర్భిణులు అందరూ సుఖ ప్రసవం పొంది సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. మాతృత్వం సృష్టిలోని ప్రతి మహిళకూ భగవంతుడు ఇచ్చిన వరం అన్నారు. ఈ సమయంలో పౌష్టికాహారం తీసుకుని చక్కని పిల్లలకు జన్మ నివ్వాలని ఆశీర్వదించి ఆకాంక్షించారు. అనంతరం సాయిట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రసాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వినోద్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, సాయిట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్, ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి, సాయిట్రస్టు సభ్యులు రాఘవేంద్ర, నారాయణనాయక్, మాతృమండలి సభ్యులు పద్మలత, నాగలక్ష్మి, పద్మజ, సిడిపిఒలు, నోడల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు అధ్యాపకుడికి డాక్టరేట్

డాక్టరేట్ పొందిన ప్రశాంత్

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు అనుబంధ కళాశాల కలికిరి ఇంజినీరింగ్ కళాశాలలో ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఎం.ప్రశాంత్‌కు డాక్టరేట్ ప్రదానం చేస్తూ వర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ నాగప్రసాద్‌నాయుడు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రశాంత్ 'స్ట్రక్షరల్ అండ్ ఎనర్జీ ట్రాన్స్‌ఫర్ స్టడీస్ ఆఫ్రేర్ ఎర్త్ డోపెడ్ బిస్మత్ బోరేట్ గ్లాసస్–అప్లికేషన్ ఇన్ ఆప్టికల్ ఆమ్లిఫికేషన్' అనే అంశంపై పరిశోధన చేసినందుకు అనంతపురం జెఎన్‌టియు డాక్టరేట్ ప్రదానం చేసింది. నంద్యాల 'ఆర్జియమ్ సెట్" ఇంజినీరింగ్ కళాశాల ఫిజిక్స్ హెచ్ఒడి రవి, కలికిరి జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ఆచార్యులు టి.త్యాగరాజన్ పర్యవేక్షణలో డాక్టర్ ప్రశాంత్ పరిశోధనకు పిహెచ్‌డి పట్టాకు అర్హత సాధించనట్లు తెలిపారు.

రూ.6లక్షల వేతనంతో ఉద్యోగాలకు ఎంపిక

అనంతపురం : సంవత్సరానికి రూ.6 లక్షల వేతనంతో జెఎన్‌టియు నుంచి ముగ్గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఇన్‌ఛార్జి విసి హెచ్.సుదర్శనరావు తెలిపారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 16 నుంచి 17వ తేదీ వరకూ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో రాత పరీక్ష ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుక్రవారం ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ నియామకాల్లో ముగ్గురు జెఎన్‌టియు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను విసి ఒఎస్‌డి ఎన్.దేవన్న రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.వసుంధర, ఇండస్ట్రియల్ రిలేషన్స్ డైరెక్టర్ విశాలి, తదితరులు అభినందించారు.

విఒఎపై రాజకీయ ఒత్తిళ్లు తగదు

ఎపి వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్

ప్రజాశక్తి-శింగనమల

ఐకెపి ఎపిఎంకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు, మహిళలు

నిదనవాడ విఒఎ శివమ్మపై రాజకీయ ఒత్తిళ్లు తెచ్చి విధుల నుంచి తొలగించడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ అన్నారు. శివమ్మను తొలగించడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి వెలుగు కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు విఒఎలను తొలగించడం మంచిది కాదన్నారు. పదేళ్లుగా పని చేస్తున్న శివమ్మ మహిళా సంఘాల సభ్యులకు అనేక సేవలు చేసిందన్నారు. అలాంటి ఆమెను అధికార బలంతో తొలగించాలని చూడటం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విఒఎ శివమ్మతోపాటు విఒఎలను అందరినీ కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఐకెపి ఎపిఎం వీరనారప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సూర్యప్రకాష్, వరలక్ష్మి, నారమ్మ, పూజారి మునెమ్మ, టి.లక్ష్మీదేవి, సన్నల్లో అన్నపూర్ణమ్మ, పూజారి నాగలక్ష్మి, వెంకటమ్మ, బాలమ్మ, కామాక్షి, మేకల పెద్దన్న శ్రీనివాసులు, నల్లప్ప, ఓబులేసు, నాగరాజు, చంద్రశేఖర్, ఓబన్న, బాలన్న, కుమార్, 150 మంది మహిళలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-యల్లనూరు

సమావేశం లో మాట్లాడుతున్న ఎంపిడిఒ వీరరాజు

మండలంలో జాబ్‌కార్డు కలిగిన కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపిడిఒ వీరరాజు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలతో తప్పనిసరిగా వందరోజుల పనిని పూర్తి చేయించాలన్నారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు పండ్ల మొక్కలు మంజూరు విషయంపై కాగా ఎపి దూరవిద్య ద్వారా 6వ నుంచి 10వ తరగతి వరకూ తిరిగి చదువుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. కావున ఫీల్డ్ అసిస్టెంట్లు దూరవిద్య ద్వారా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ షబ్బీర్, ఇసి ఓబులు, టెక్నికల్ అసిస్టెంట్లు ప్రతాప్, శంకర్, శ్రీనివాసులు, జయరాం, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దూరవిద్య పోస్టర్ విడుదల

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ దూరవిద్యకు సంబంధించిన పోస్టర్‌ను ఎంఇఒలు చంద్రశేఖర్, పరమేశ్వరరెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యను మధ్యలోనే ఆపేసి ఉన్నత విద్య అవకాశం కోల్పోయిన విద్యార్థులకు ప్రభుత్వం సువర్ణ వకాశం కల్పించిందన్నారు. చదువుకోవాలనుకునే వారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిధర్‌రెడ్డి, శ్రీరంగయ్య, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గుత్తికోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

వైసిపి ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

గుత్తికోటను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని వైసిపి ఐటీ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురంలో రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుత్తికోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. గుత్తికి దగ్గరగా ఉన్న వాల్మీకి, బెలుం గుహలను కలుపుతూ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటక హోటళ్లను ఏర్పాటు చేసి టూరిజం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందివ్వాలన్నారు. అలాగే జిల్లాలోని పెన్నోబిలం, తాడిపత్రిలోని ఆలయాలు, యాడికి దగ్గర కోన, ఆలూరు కోన జలపాతాలు, రాయదుర్గం పురాతనమైన కోటలు, ఆలయాలతోపాటు పిఎబిఆర్, ఎంపీఆర్ డ్యాముల వద్ద పార్కులను అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విమోచన సమితి నాయకులు కాశీరావు, జ్ఞానేశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యదర్శి సేవలు ప్రశంసనీయం

అనంతపురం కార్పొరేషన్ : మున్సిపల్ కార్పొరేషన్ కార్యదర్శిగా, హెల్త్ ఆఫీసర్‌గా సంఘం శ్రీనివాసులు అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు కొనియాడారు. బదిలీపై వెళ్తున్న సంగం శ్రీనివాసులును శుక్రవారం అనంతపురం నగరపాలక కౌన్సిల్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లకుపైగా సంఘం శ్రీనివాసులు ఉద్యోగ బాధ్యతలు ఎంతో అంకితభావంతో నిర్వహించారన్నారు. ప్రధానంగా కరోనా సమయంలో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ఆయన చేసిన పనితీరు వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఎసిపి హరిప్రసాద్, పలువురు కార్పొరేటర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

30న రైతు సేవా సహకార సంఘం సమావేశం

నార్పల : మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం మహాజనసభ సమావేశాన్ని ఈనెల 30నన నిర్వహించనున్నట్లు సహకార శాఖ సీనియర్ ఇన్స్‌పెక్టర్ అఫీషియల్ పర్సన్, ఇన్‌ఛార్జి సృజన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంఘ సభ్యులైన రైతులందరూ తప్పకుండా హాజరుకావాలని తెలిపారు.

గురుకుల పాఠశాల తనిఖీ

బుక్కరాయసముద్రం : మండలంలోని కొర్రపాడు వద్ద ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థినులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు రావడంతో ఆకస్మికంగా తనిఖీకి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేసే ఆహారా పదార్థాలు నాణ్యతగా లేకపోవడంతో ప్రిన్సిపాల్ విజయలక్ష్మిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరూ పేద విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారని, అలాంటి వారికి సక్రమంగా భోజనం అందివ్వకపోతే ఎలా అని నిలదీశారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అలాగే సిబ్బంది సమయ పాలన పాటించకుండా ఇష్టానుసారంగా రిజిస్ట్రర్‌లో సంతకాలు చేయడం గమణించి తహశీల్దార్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, ఎంపిడిఒ తేజోష్ణ, మండల విద్యాధికారులు నవీద, లింగానాయక్, తదితరులు పాల్గొన్నారు.

పశువులను రోడ్లపై వదిలితే చర్యలు

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలో రహదారులపై ఆవులు, గేదెలను వదిలితే యజమానులపై చర్యలు చేపడతామని మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియా శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పశువులను రహదారులపై వదలడంతో పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు కూడా జరిగి వాహనదారులు గాయపడుతున్నారని చెప్పారు. రహదారులపై ఉన్న పశువులను మూడు రోజుల లోపు యజమానులు ఇంటి వద్ద కట్టి వేసుకోవాలన్నారు. లేనిపక్షంలో పోలీస్ శాఖతో కలిసి మున్సిపల్ చట్టం 254,255 సెక్షన్ల ప్రకారం చర్యలు చేపడతామన్నారు. అలాగే ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆవులు, గేదెలను గోశాలకు తరలిస్తామన్నారు.

పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలిసిన డైరెక్టర్

అనంతపురం : రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్యను శుక్రవారం మంగళగిరిలోని స్వగ్రమంలో పద్మ శాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి సీనియర్ కార్యకర్త మృతి

శింగనమల : మండల కేంద్రానికి చెందిన మొండెం సుధాకర్‌యాదవ్ శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఐచర్ డ్రైవర్‌గా పని చేస్తున్న సుధాకర్‌యాదవ్ మృతిచెందడంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. సుధాకర్‌యాదవ్, పార్టీలో క్రియాశీలకంగా పని చేయడంతోపాటు నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్ అభిమాని ఎన్నో సేవలు చేశారు. అలాంటి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరారు.

1 నుంచి టిడిపి సభ్యత్వ నమోదు

పామిడి : ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, మండల ఇన్‌ఛార్జి ఈశ్వర్ ఆదేశాల వచ్చేనెల 1వ తేదీ నుంచి టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభించనున్నట్లు మండల టిడిపి నాయకులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ 1వతేదీ నుంచి ఎంతో ప్రతిష్టాత్మకంగా క్రియాశీలక సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్‌ఆర్.రమేష్, బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, జింకల సంజీవకుమార్, నారాయణస్వామి, దాసరి లక్ష్మీకాంతమ్మ, ముసలిరెడ్డి, బొమ్మా మోహన్, రాజేష్‌నాయక్, అనుంపల్లి శీన, కరూరు శివ, శ్రీరాములు, కుమార్, వడ్డే శివ, పెద్ద రంగనాయకులు, గంపమల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.

పేదలకు భరోసా సిఎం రిలీఫ్ ఫండ్



బాధితులతో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం రూరల్ : పలువురు బాధితులకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న కె.వేణుగోపాల్‌కు రూ.105452, డొక్కా కల్పన రూ.23920, పి.శశికళ రూ.101964, మారుతీప్రసాద్ రూ.35000, దూదేకుల రెహనా రూ.69650 మంజూరైనట్లు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ధైర్యం నింపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ల సమీక్ష

అనంతపురం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో కుష్టు వ్యాధి విభాగం జిల్లా అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ అధ్యక్షతన జిల్లాలోని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లతో నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. కుష్టువ్యాధిని తొలిదశలోనే గుర్తించడం వల్ల అంగవైకల్యం నుంచి రక్షించవచ్చన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది డాక్టర్ గంగాధర్‌రెడ్డి, డాక్టర్ శివారెడ్డి, పారామెడికల్ అధికారి నాగన్న, హెచ్ఇఒ సత్యనారాయణ, పారామెడికల్ అధికారురి రాముడు, తదితరులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

గుత్తిలో పట్టపగలే చోరీ

గుత్తి : పట్టణంలో శుక్రవారం రెండు ఇళ్లల్లో పట్ట పగలే చోరీ జరిగింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న రాంబాబు, రవి ప్రయివేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం వారి ఇళ్లకి తాళాలు వేసి పాఠశాలలకు వెళ్లారు. గమనించిన గుర్తు తెలియని దుండగులు వారి ఇళ్లల్లోకి చొరబడి చోరీ చేశారు. భోజన విరామ సమయంలో ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తెరిచి ఉండటం చూసి లోపలికి వెళ్లి పరిశీలించారు. బీరువాల్లో వస్తువులు చెల్లా చెదురుగా పడి ఉండటంతో అనుమానంతో పరిశీలించగా బీరువాలో ఉన్న నగదుతోపాటు వెండి ఆభరణాలు చోరి గురయ్యాయి. రాంబాబు ఇంటిలో 5తులాల వెండి వస్తువులు, రూ.5వేలు నగదు, రవి ఇంటిలో 20తులాల వెండి ఆభరణాలుతో పాటు ఏటీఎం కార్డులు అపహరణకు గురైనట్లు పోలీసులకు బాధితులు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

చిన్నారిపై కుక్కల దాడి

గుత్తి : గుత్తి ఆర్ఎస్ లోని రామాలయం వీధిలో శుక్రవారం రోషిణి అనే చిన్నారిపై కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. గుత్తి ఆర్ఎస్ వంకబడి సమీపంలో నివాసం ఉండే రైల్వే ఉద్యోగి ప్రసాద్, భారతి దంపతుల కుమార్తె రోషిని రామాలయం వీధిలో ట్యూషన్‌కు వెళ్లింది. మూత్ర విసర్జనకు ట్యూషన్ నుంచి బయటికి వచ్చిన చిన్నారి రోషిణిపై కుక్కలు విచక్షణారహితంగా దాడి చేసి కాళ్లు, చేతులు, మొహానికి కరిచాయి. గమనించిన స్థానికులు బిగ్గరగా కేకలు వేసి కుక్కలను తరిమివేశారు. మున్సిపాలిటీలో కుక్కల బెడదని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇసుక వాహనాలు సీజ్

శింగనమల : మండల పరిధిలోని పి.జలాలపురం వంక నుంచి ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఓ హిటాచితోపాటో ఓ స్కార్పియో వాహనాలను సీజ్ చేసినట్లు సిఐ కౌలుట్లయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు..పక్కాగా అందిన సమాచారం మేరకు ఇసుక రవాణాపై సిబ్బందితో దాడి చేసి వాహనాలను సీజ్ చేయడంతోపాటో యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎవరు ఇసుక అక్రమంగా తరలించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పాతపల్లిలో చోరీ..

యల్లనూరు : మండల పరిధిలోని పాతపల్లి గ్రామంలో చోరీ జరిగిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాతపల్లి గ్రామానికి చెందిన బాధిత మహిళ లక్ష్మీదేవి వివరాల మేరకు.. తన కూతురు హైదరాబాద్‌లో నివాసం ఉంటుండటంతో ఆరురోజుల క్రితం ఇంటికి తాళం అక్కడికి వెళ్లింది. అయితే అక్కడి నుంచి శుక్రవారం ఇంటికి రావడంతో చోరీ జరిగినట్లు గుర్తించింది. గుర్తు తెలియని దుండగులు ఇంటి తలుపు పగులగొట్టి, టివితోపాటు బీరువాలోని రూ.60వేల నగదును దోచుకెళ్లినట్లు వాపోయింది. సమాచారం అందుకున్న అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలిక

అనంతపురం క్రైం : తప్పిపోయిన ఆరేళ్ల బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన శుక్రవారం నగరంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు స్థానిక మొదటి రోడ్డు శివాలయం సమీపంలో నవీన్, సౌమ్య దంపతులు నివాసముంటున్నారు. సౌమ్య స్థానిక రుద్రంపేటలో ఉన్న పుట్టింటికి వెళ్లింది. తల్లి దగ్గరకు వెళ్లిన తన్వి శుక్రవారం సాయంత్రం స్థానిక రుద్రంపేట లోని శ్రీ చైతన్య స్కూల్ సమీపంలో ఆడుకుంటూ తప్పిపోయింది. అర్ధగంటయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆ తల్లిదండ్రులు ఆందోళన చెందారు. రుద్రంపేట కూడళిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న నాల్గవ పట్టణ ఎస్సై రాంప్రసాద్ కు విషయాన్ని తెలియజేశారు. ప్రాథమికంగా ఆ పరిసరాలలో పోలీసులు విచారించగా... ఆ చిన్నారిని అదే ప్రాంతంలో సైకిల్ తొక్కుతున్న మరొక బాలుడు వెంట వెళ్లినట్లు తేలింది. ఒక్కసారిగా పోలీసులు ఉలిక్కిపడ్డారు. ఈ సమాచారం వెంటనే ఎస్పీ పి.జగదీష్‌కి చేరడంతో తక్షణమే నగరంలో అన్ని పోలీసు స్టేషన్లు, బ్లూ కోల్ట్స్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రత్యేక పోలీసు బందాలను సైతం రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. రుద్రంపేట, రాంనగర్ ప్రాంతాలలో ఇల్లిల్లూ జల్లెడపట్టారు. గంటన్నర తర్వాత ఎట్టకేలకు రుద్రంపేట ప్రాంతంలోని ఓ ఇంట్లో ఉండటాన్ని గమనించి చిన్నారిని పట్టుకున్నారు. ఆ అమ్మాయి ఫాలోయింగ్ వెళ్లిన సైకిల్ తొక్కుతున్న బాలుడు కూడా తన్వి చదివే స్కూలు పిల్లవాడు కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సరదాగా ఆడుకుంటూ వెళ్లి ఇంటికి తిరిగి రాలేని స్థితిలో తప్పిపోయినట్లు పోలీసులు తెలుసుకుని చిన్నారిని ఆ తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను అప్పగించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారిని సురక్షితంగా అప్పగించిన అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐలు కనుమూరిసాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, సబ్ ఇన్స్‌పెక్టర్ రాంప్రసాద్, పోలీసు బృందాలను ఎస్పీ అభినందించారు.

ఎస్పీని కలిసిన అధికారులు

అనంతపురం

ఎస్పీకి బొకే అందజేస్తున్న సబ్ కలెక్టర్ వినూత్న

క్రైం : ఎస్పీ పి.జగదీష్‌ని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న శుక్రవారం ఎస్పీ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రొహిబిషన్, ఎక్సైజ్ విభాగం డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

హజరత్‌వలి ఉరుసు

పెద్దపప్పూరు : మండలం పరిధిలోని చాగల్లు గ్రామంలో హజరత్‌వలి ఉరుసును ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున ఒంటిగంట నుంచి పూలగుమ్మను అలంకరించి గంధాన్ని గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

పాఠశాలలు, వసతి గృహాల తనిఖీ

రాయదుర్గం : పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలతోపాటు వసతి గృహాలను రాయదుర్గం పోలీస్ ఇన్‌స్పెక్టర్ జయానాయక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అందుతున్న విద్య, తదితర అంశాలపై ఆరాతీశారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

అనంతపురం : సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ముత్తవల్లీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఎం షఫీ పిలుపునిచ్చారు. మిలాద్ ఉన్ నబి వేడుకల్లో భాగంగా శుక్రవారం నగరంలోని పాతూరు స్వర్ణకారుల వీధిలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి సందర్భంగా ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గౌస్ మొహిద్దీన్, మైనార్టీ నాయకులు తాజ్, హాఫిజ్ జబ్బార్ దర్గా అధ్యక్షులు ఎక్బాల్, కార్పొరేటర్ బాబా, కోశాధికారి మాబు, అస్లాం, అరీఫ్, జావేద్, బాబా కలేషా, జిలాన్, మహేంద్ర పద్మాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

యల్లనూరు : మండల పరిధిలోని లక్షుంపల్లి గ్రామ సమీపంలో ఉన్న చిత్రావతి నది నుంచి శుక్రవారం తెల్లవారుజామున ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

జెడ్పీ హైస్కూల్ తనిఖీ

ఆత్మకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఇఒ వరలక్ష్మి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. తర్వాత సైన్స్ ల్యాబ్‌ను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు సూచించారు. తర్వాత విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు నరసింహారెడ్డి, రామాంజనేయులు, హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ఉరవకొండ : కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలు మేరకు శుక్రవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయిలు, అబ్బాయిలకు వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే వివాహం చేయాలన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టం ప్రకారం చిన్నవయసులోనే వివాహం చేయడం నేరమన్నారు. అలాగే భ్రూణహత్యలకు పాల్పడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ప్రియ హెబ్సిబా, ఏఎన్ఎమ్ అనూషా, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన 'స్వచ్ఛత హి సేవ'

పెద్దాసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

ప్రజాశక్తి-అనంతపురం

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ వర్కర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, ఎమ్మెన్వోస్, ఎఫ్ఎన్‌వో, డైట్ వర్కర్స్ కోసం మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా అందరికీ రక్త పరీక్షలు, ఈసీజీ, క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గవర్నమెంట్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యారావు మాట్లాడుతూ ఆసుపత్రి సిబ్బంది ఆరోగ్యం తమ బాధ్యత అన్నారు. మీరందరూ ఆరోగ్యంగా ఉంటేనే ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్, ఆర్ఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ భార్గవి, డాక్టర్ డింపుల్, డాక్టర్ రూహి తబసం, డాక్టర్ మనుశ్రీ, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ వన్ నాగమణి, గ్రేట్ టు రజని, నాగమణి, ఐసియన్స్ శోభ, నీలిమ, ప్రసన్న, రేష్మ హైమావతి, హర్షియా, ల్యాబ్ టెక్నీషియన్ ఎం.గీత, ఈసీజీ టెక్నీషియన్ రేణుక, రసూల్, అమర్నాథ్, నూరు, నాగరాజు, రాజశేఖర్, కృష్ణవేణి, తదితరులు జుబేదా పాల్గొన్నారు.

ఉరవకొండ : ఉరవకొండ-1 సచివాలయం పరిధిలోని పాతపేటలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్-13లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వచ్ఛత, పరిసరాలు పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ గౌడ్, అంగన్వాడీ కార్యకర్త శ్వేతనాగు, ఆయా పుష్పావతి, 1వ సచివాలయ సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఫ్రెర్ ఫాదర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తహశీల్దార్ మునివేల్, ఇఒఆర్‌డి దేవదాస్, ప్రిన్సిపాల్ మోహన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. తర్వాత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, టిడిపి నాయకుడు లాల్‌స్వామి, ఉపాధ్యాయులు ఆదిమూర్తి, సుబ్బారాయుడు, మాధవి, సులోచన, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, హెల్త్ అసిస్టెంట్ సెట్టికల్లు, శానిటరీ కార్యదర్శులు పి.సురేష్‌బాబు, దుర్గాప్రసాద్, ఆరోగ్య కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నార్పలలో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

రాయదుర్గం : స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాయదుర్గం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప, వైసిపి వార్డు ఇన్‌ఛార్జిలు పొరాళు శివ, బషీర్, ఉపాధ్యాయులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంతోపాటు మండలంలోని పంచాయతీల్లో ఎంపిడిఒ దివాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థులతో కలిసి స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తడిచెత్త, పొడిచెత్త, హోం కంపోస్టింగ్, దోమల నివారణ, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నాగేశ్వరరావు, ఇఒఆర్‌డి శైలజారాణి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఉమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేష్, పంచాయతీ కార్యదర్శులు చరణ్, పరశురాం, శ్రీనివాసులు, లక్ష్మీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

'స్వర్ణాంధ్ర' పోస్టర్లు విడుదల

గుత్తి : పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్వర్ణాంధ్ర ఏ 2047 కార్యక్రమానికి సంబంధించిన మంగళవారం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీసాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వరరెడ్డి, పిఆర్ఆర్ ఎంబిఎ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్నకుమార్, సచివాలయ అధికారి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పలుఅంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి క్యాంపస్ సిఇఒ ఎ.శ్రీరాములు, సచివాలయాల అధికారులు విజయ్‌కుమార్, సుధాకర్, బాబా ఫక్రుద్దీన్, మదన్, షరీఫ్, దీపక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

బెలుగుప్ప : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎంపిడిఒ జిఎస్ రామచంద్ర, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రోజూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి మాధవరెడ్డి, హౌసింగ్ ఎఇ శివారెడ్డి, టిడిపి నాయకులు తిప్పేస్వామి, అంగడి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మహాకవి గుర్రం జాషువా జయంతి

అనంతపురం : కవికోకిల, కవితా విశారద, మహాకవి గుర్రం జాషువా జయంతినిజాషువా సాహిత్య పీఠం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు హెచ్.నాగలింగయ్య, డాక్టర్ నానీల నాగేంద్ర, పూజారి ఈరన్న శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఇందులో భాగంగా నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రధాన గేటుకు ఎదురుగా ఉన్న గుర్రం జాషువా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్నట్లు తెలిపారు. అనంతరం 10.30 గంటలకు కామర్స్ సెమినార్ హాలులో జాషువా సాహిత్య సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్రీడల్లో 'అనంతలక్ష్మి' విద్యార్థి ప్రతిభ

విద్యార్థికి బొకే అందజేస్తున్న అనంతలక్ష్మి స్కూల్ ఛైర్మన్ అనంతరాముడు

అనంతపురం : అనంతపురంలోని అనంత లక్ష్మి ఇంటర్నేషనల్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న సి.వినయ్‌కుమార్ పాఠశాల స్థాయి క్రీడల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచినట్లు ఛైర్మన్ అనంత రాముడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుట్‌బాల్ అండర్-17 విభాగంలో జిల్లా తరుపున అత్యున్నత ప్రతిభ కనబరిచి ఈనెల 28న పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలో పాల్గొననున్నట్లు తెలిపారు. జిల్లా తరుపున అనంత లక్ష్మి పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల వైస్‌ఛైర్మన్ రమేష్‌నాయుడు, సీఈఓ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు నళిని, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పాఠశాలలో పర్యాటక దినోత్సవం

గుత్తి : పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న శ్రీ పట్టు కేశవ పిళ్ళై జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు గుత్తి కోటపై వ్యాసరచన చిత్రలేఖనం వకృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు సి. విజయభాస్కర్, జెమిని ఎలక్ట్రానిక్స్ అధినేత కేశ.సురేష్ గౌడ్, కోటగైడ్ ఎం.రమేష్ చేతుల మీదుగా బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సుభాన్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ విద్యార్థుల దేశానికి వెన్నెముక లాంటివారన్నారు. దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలని చెప్పారు. చారిత్రక కట్టడాల గల గుత్తి కోట చరిత్రను ప్రపంచానికి తెలియజేసే బాధ్యత విద్యార్థులు తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని జడ్పీ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

నార్పల : మండలంలోని నాయనపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సునీతమ్మ మాట్లాడుతూ గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. పౌష్టికాహార లోపం వస్తే ఎన్నో అనార్థాలకు దారి తీస్తుందన్నారు. కావున తప్పనిసరిగా అంగన్వాడీల్లో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, గ్రామస్తులు, చిన్న పిల్లల తల్లులు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ సిడిపిఒ భారతి యల్లనూరు-1 కేంద్రంతోపాటు 85 నిట్టూరు, మేడికుర్తి, తదితర గ్రామాల అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజామణి, అంగన్వాడీ యూనియన్ లీడర్లు, కార్యకర్తలు, మినీ అంగన్వాడీలు పాల్గొన్నారు.

మైనింగ్ మాఫియాపై చర్యలకు వినతి

రాయదుర్గం : డి.హీరేహాల్ మండలంలోని జాజరకల్ వద్ద అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం కలెక్టర్ కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జాజరకల్ వద్ద మైనింగ్ మాఫియా భారీ యంత్రాలు ఏర్పాటు చేసి మైనింగ్‌ను దోచుకుంటోందన్నారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుళ్లాయప్ప, పట్టణ ఉపాధ్యక్షుడు జిలాన్ బాషా, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

రాయదుర్గం : జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ రాయదుర్గం బ్రాంచి విభాగం, మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ శుక్రవారం సంయుక్తంగా రాయదుర్గంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి, మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ కలిసి హెచ్ఐవి వైరస్, ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, వాటి నివారణపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్, కళాశాల అధ్యాపకులు, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.